మంథనిలో మంత్రి శ్రీధర్‌బాబు బిజీబిజీ

- బాధిత కుటుంబాలకు పరామర్శలు
- అభివృద్ధి పనుల పర్యవేక్షణ
- రెండు రోజులపాటు పర్యటన

మంథనిలో వర్షంలోనే అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

మంథని, జూలై 21 (విజయక్రాంతి): ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గడిచిన రెండు రోజులుగా తన సొంత నియోజకవర్గమైన మంథనిలో క్షణం తీరిక లేకుండా బిజీ బిజీగా గడిపారు. ఒకవైపు బాధిత కుటుంబాలను పరామర్శించి కొండంత ధైర్యాన్ని ఇస్తూనే, మరోవైపు మంథని పట్టణ సమగ్ర అభివృద్ధి పనులు, రాబోయే గోదావరి పుష్కరాల ముందస్తు ఏర్పాట్లపై క్షేత్రస్థాయి పరిశీలనలు జరుపుతూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. సోమవారం ముత్తారం మండలంలో పర్యటించారు. కేశనపల్లి గ్రామంలో మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం తండ్రి లింగయ్య నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మంగళవారం ఉమ్మడి ఏపీ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు సోదరి, మంథని మాజీ సర్పంచ్ స్వర్గీయ సువర్ణ చంటయ్య సతీమణి సువర్ణ వనమాల అంత్యక్రియలకు హాజరయ్యారు. శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. మంథని పట్టణ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించి మంత్రి సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధి పనుల పురోగతిపై శ్రీధర్ బాబు నిరంతర అధికారులతో పర్యవేక్షణ కొనసాగించారు. మంథని గోదావరి తీరాన్ని సందర్శించిన మంత్రి, రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాశ్వత ప్రాతిపదికన చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. మంథని పట్టణంలో పాత పెట్రోల్ బంక్ నుంచి బస్ డిపో వరకు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 100 అడుగుల ప్రధాన రహదారి పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.

కేసముద్రం మార్కెట్‌కు విక్రయానికి వచ్చిన జైశ్రీరామ్ రకం ధాన్యం

జైశ్రీరామ్ ధాన్యానికి రికార్డ్ ధర

- క్వింటాలుకు రూ.4,013
- ఎల్ నినో ప్రభావమే కారణం

కేసముద్రం, జూలై 21 (విజయక్రాంతి): ఎల్ నినో నేపథ్యంలో ధాన్యం ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇందులో భాగంగానే జైశ్రీరామ్ సన్న రకం ధాన్యానికి మహబూబాబాద్ జిల్లా కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం ఆల్ టైం రికార్డు ధర లభించింది. ఇదే జిల్లాకు చెందిన కోమటిపల్లి గ్రామ రైతు నునావత్ బాలాజీ గత ఏడాది పండించిన జైశ్రీరామ్ సన్నరకం దాన్యం 9 బస్తాలను కేసముద్రం మార్కెట్‌కు విక్రయానికి తెచ్చాడు. ఈ ధాన్యానికి గరిష్ట ధర క్వింటాలుకు రూ.4,013 ధర లభించింది. గతేడాది ఇదే నెలలో ఇదే రకం ధాన్యానికి గరిష్టంగా రూ.3,600 క్వింటాలుకు లభించగా ఈ ఏడాది అదనంగా రూ.400 ధర పెరగడం విశేషం. ఇంత ధర ధాన్యానికి లభించడం మార్కెట్ చరిత్రలో ఇదే ప్రథమమని మార్కెట్ ఇన్చార్జి కార్యదర్శి రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఎల్ నినో ప్రభావం కారణంగా ధాన్యానికి డిమాండ్ ఏర్పడిందని, ఇందులో పాత రకం ధాన్యానికి మరింత డిమాండ్ ఉందని, అందులో మేలైన సన్న రకం ధాన్యంగా గుర్తింపు పొందిన జైశ్రీరామ్ ధాన్యానికి మార్కెట్లో విపరీతమైన డిమాండ్ పెరిగిందని చెప్పారు.

కోరుట్లలో ఆర్టీసీ బస్సు చోరీ

- ప్లాట్ ఫామ్ నుంచి ఎత్తుకెళ్లిన అగంతకుడు

కోరుట్ల జులై 21 (విజయక్రాంతి): జగిత్యాల జిల్లా కోరుట్ల బస్టాండ్ నుంచి ఆర్టీసీ బస్‌ను ఎత్తుకెళ్లిన గుర్తుతెలియని వ్యక్తి ఎత్తుకెళ్లిన ఘటన సంచలనం రేపింది. వివరాల్లోకి వెళితే కోరుట్ల బస్సు టీఎస్8 జడ్ 0103నంబర్ గల బస్‌ని గుర్తు తెలియని వ్యక్తి ఎత్తుకెళ్లాడు. విషయం తెలిసిన ఆర్టీసీ అధికారులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఆ బస్సు నిజామాబాద్ వైపు వెళ్లిందని తెలియడంతో కోరుట్ల మెట్‌పల్లి పోలీసులు అప్రమత్తమై ఆ మార్గంలో గాలింపు చర్యలు చేపట్టారు. ఇబ్రహీంపట్నం మండలం గండి హనుమాన్ దేవాలయం వద్ద ఆర్టీసీ బస్సు చెట్టును ఢీ కొట్టి ఉండడం గమనించి పోలీసులు బస్‌ని స్వాధీనం చేసుకొని నిందితుడు కందుల సాంబయ్యను అదుపులోకి తీసుకున్నారు. ధర్మపురి మండలం నాగారం గ్రామానికి చెందిన వ్యక్తిగా అతన్ని గుర్తించారు. ఆర్టీసీ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేడు ఓ మోస్తరు వర్షాలు

హైదరాబాద్, జూలై 21 (విజయక్రాంతి): రాష్ట్రంలోని పలు జిల్లాల్లో బుధవారం తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచించింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జిగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో వర్షాలు కురువనున్నాయి. ఈమేరకు ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ జారీచేసింది. మంగళవారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిశాయి. హైదరాబాద్, వికారాబాద్, మంచిర్యాల, ఆదిలాబాద్, కుమ్రంభీం, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జోగులాంబ గద్వాల, ఖమ్మం, జగిత్యాల, మహబూబాబాద్, వనపర్తి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిశాయి. మిగలిలిన జిల్లాల్లోనూ అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిశాయి.

టీచర్ల టెట్ నోటిఫికేషన్ విడుదల

- నేటి నుంచి 29 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు
- సెప్టెంబర్ 7 నుంచి 11 వరకు పరీక్షలు

హైదరాబాద్, జూలై 21 (విజయక్రాంతి): ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నోటిఫికేషన్‌ను విద్యాశాఖ విడుదల చేసింది. నేటి నుంచి ఈ నెల 29 వరకు (8 రోజులు)ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తారు. ఆగస్టు 31 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సెప్టెంబర్ 7 నుంచి 11 వరకు ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహిస్తారు. ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు ఉదయం సెషన్, మధ్యాహ్నం సెషన్ 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఉంటుంది. సెప్టెంబర్ 28 నుంచి 30 మధ్యలో ఫలితాలను వెల్లడించనున్నారు. ఏడాదికి ఇన్‌సర్వీస్ టీచర్లకూ రెండు టెట్‌లను నిర్వహించనున్నారు. ఓసీ, బీసీ టీచర్లకు ఒక్కో పేపర్‌కు రూ.750, రెండు పేపర్‌లు రాస్తే 1000 రూపాయలు, ఎస్సీ, ఎస్టీ టీచర్లు, దివ్యాంగ టీచర్లకు ఒక్కో పేపర్‌కు రూ.700, రెండు పేపర్లు రాస్తే 950 రూపాయలు ఫీజు వసూలు చేయనున్నారు. ఇన్ సర్వీస్ టీచర్ రాసే ఈ టెట్ కేవలం అర్హత కోసం మాత్రమే. దీనికి డీఎస్సీలో ఎలాంటి వెయిటేజీ ఉండదు. ఎస్జిటీ టీచర్లు, ఎల్ఎఫ్ఎల్ హెడ్‌మాస్టర్స్ పేపర్ 1కి అర్హులు కాగా, స్కూల్ అసిస్టెంట్ టీచర్లు, టీజీటీలు, లాంగ్వేజ్ పండితులు, హైస్కూల్ హెడ్ మాస్టర్లు పేపర్ 2కి అర్హులు. సర్వీస్‌లో కొనసాగడానికి ప్రమోషన్ల కోసం మాత్రమే ఈ టెట్ ఉపయోగపడుతుంది. సిలబస్‌లో ఎలాంటి మార్పులు లేవు. 150 మార్కులకు టెట్ నిర్వహిస్తారు. ఓసీ టీచర్లకు 90 మార్కులు, బీసీ టీచర్లకు 75 మార్కులు, ఎస్సీ ఎస్టీ, దివ్యాంగ టీచర్లకు 60 మార్కులు అర్హతగా నిర్ణయించారు. దరఖాస్తు సమయంలో ఎలాంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేసుకోవడానికి విద్యాశాఖ హెల్ప్‌డెస్క్‌లను కూడా అందుబాటులో ఉంచింది.

మరిన్ని వార్తలు

www.vijayakranthinews.comలో..

తూప్రాన్ మున్సిపాలిటీ కార్యాలయం, మెదక్ జిల్లా
ఇ-మెయిల్:municipalitytoopran@gmail.com
సంప్రదించు నం. 9849588039/9490066885/9866296751

Lr.No.E1/19/2026, **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన** తేది:21-07-2026

తూప్రాన్ మున్సిపాలిటీలో మున్సిపల్ జనరల్ ఫండ్/SFC/15th FC పనుల క్రింద సివిల్ పని కొరకు నమోదిత కాంట్రాక్టర్ నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరబడుతున్నవి.
1. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 23-07-2026న ఉ. 11.25 గం.
2. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ముగింపు తేది: 30-07-2026న ఉ. 11.35 గం.
3. బిడ్ల స్వీకరణకు చివరి తేది & సమయం: 30-07-2026న ఉ. 11.35 గం.
4. ధర బిడ్ తెరుచు తేది (ఆర్థిక బిడ్ స్టేజ్): 30-07-2026న ఉ. 11.40 గం.
తదుపరి వివరాలు మరియు స్పష్టీకరణలను అన్ని పని రోజులలో కార్యాలయ వేళలలో కమిషనర్ లేదా మున్సిపల్ ఇంజినీర్, తూప్రాన్ మున్సిపాలిటీ నుండి కోరవచ్చును.
DIPR- Ro.No.6403-PP/CL/ADVT/2026-27, తేది: 21-07-2026 సం/- మున్సిపల్ కమిషనర్, తూప్రాన్ మున్సిపాలిటీ

PROFECTUS CAPITAL
ప్రోఫెక్టస్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్డ్. ఆఫీస్ నం. రిజిస్టర్డ్ మరియు కార్పొరేట్ ఆఫీస్ చిరునామా: 3B, 35 నుండి 40, 3వ అంతస్తు, ఫీనిక్స్ ప్యారగాన్ ప్లాజా, LBS మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబయి – 400070

స్వాధీనతా ప్రకటన
అనుబంధం IV (రూల్ 8 (1) చూడండి) (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **ప్రోఫెక్టస్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్**, దాని నమోదిత కార్యాలయం: 3B, 35 నుండి 40, 3వ అంతస్తు, ఫీనిక్స్ ప్యారగాన్ ప్లాజా, LBS మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబయి యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం 04 మే, 2026 నాటికి **రూ. 1,33,25,314 (ఒక కోటి ముప్పై, మూడు లక్షల ఇరవై ఐదు వేల మూడు వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవల్సిందిగా **రుణగ్రహీత: 1. స్వూల్ లేబిలింగ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, 2. మన్‌మోహన్ రాజ్ పోలపల్లి మరియు 3) పోలపల్లి శ్రీస్రష్టలనుకోరుతూ** 22 ఏప్రిల్, 2026 తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేశారు.
రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13తోని సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **20 జూలై, 2026**న స్వాధీనం చేసుకున్నారని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు 04 మే, 2026 నాటికి **రూ. 1,33,25,314 (ఒక కోటి ముప్పై, మూడు లక్షల ఇరవై ఐదు వేల మూడు వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ, అన్ని వ్యయాలు మరియు చార్జీలు కలిపి సదరు మొత్తం కొరకు **ప్రోఫెక్టస్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క చార్జ్‌కు లోబడి మాత్రమే జరుగవలెనని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించాల్సిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

కొలేటరల్ రకం	కొలేటరల్ వివరణ
ఎక్విప్‌మెంట్	మెషినరీ / ఎక్విప్‌మెంట్ తాకట్టు. వివరాలు దిగువ తెలియజేయబడినవి. మెషినరీ రకం: న్యూ మెషినరీ కేటగిరీ: ప్రింటింగ్ & ఎక్విప్‌మెంట్ మెషినరీ మోడల్: వైగాంగ్ – ZJR 350G హై స్పీడ్ మోడ్యులర్ సర్వో డివెన్ (టెన్) కలర్ ఫ్లెక్సో ప్రింటింగ్ మెషిన్ అన్ని విడిభాగాలతో కలుపుకుని తయారీదారు: ఇంటర్‌గ్రాఫిక్ సేల్స్ అండ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్.
ఎక్విప్‌మెంట్	మెషినరీ / ఎక్విప్‌మెంట్ తాకట్టు. వివరాలు దిగువ తెలియజేయబడినవి. మెషినరీ రకం: న్యూ మెషినరీ కేటగిరీ: ప్రింటింగ్ & ఎక్విప్‌మెంట్ మెషినరీ మోడల్: IEEC– కరోనా ట్రీటర్, మోడల్ నెంబర్: RFIMNVPP/02–045–100AL–1H6CS తయారీదారు: ఇంటర్‌గ్రాఫిక్ సేల్స్ అండ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్.
ఎక్విప్‌మెంట్	మెషినరీ / ఎక్విప్‌మెంట్ తాకట్టు. వివరాలు దిగువ తెలియజేయబడినవి. మెషినరీ రకం: న్యూ మెషినరీ కేటగిరీ: ప్రింటింగ్ & ఎక్విప్‌మెంట్ మెషినరీ మోడల్: ఎలక్ట్రికల్స్ & కంట్రోల్స్‌తో పూర్తిగా DK 320 రకం స్లిట్టర్ రివైండర్ మెషీన్ తయారీదారు: ఇంటర్‌గ్రాఫిక్ సేల్స్ అండ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్.
ఎక్విప్‌మెంట్	మెషినరీ / ఎక్విప్‌మెంట్ తాకట్టు. వివరాలు దిగువ తెలియజేయబడినవి. మెషినరీ రకం: న్యూ మెషినరీ కేటగిరీ: ప్రింటింగ్ & ఎక్విప్‌మెంట్ మెషినరీ మోడల్: ఎలక్ట్రికల్స్ & కంట్రోల్స్‌తో పూర్తిగా DK 320 రకం స్లిట్టర్ రివైండర్ మెషీన్ తయారీదారు: ఇంటర్‌గ్రాఫిక్ సేల్స్ అండ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్.

ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ, తేది: 22-07-2026
సం/- అధీకృత సంతకందారు, ప్రోఫెక్టస్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్

PRUDENT ARC LIMITED
సమోదిత & కార్పొరేట్ కార్యాలయం: 611, D మాల్, ప్లాట్ నం. A–1, నేతాజీ సుభాష్ ప్లేస్, పిటంపురా, న్యూ డిల్లీ – 110 034. **Tel: +91-11-45320000 | Eamil Id: info@prudentarc.com**
CIN: U74900DL2011PLC225445

డిమాండ్ నోటీసు

దిగువ తెలిపిన రుణగ్రహీత/లు మరియు (సహ–రుణగ్రహీత) బ్యాంక్ నుండి వారి ద్వారా పొందిన రుణ సదుపాయల యొక్క అసలు మరియు వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనారని ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది మరియు రుణాలు నిరర్థక ఆస్తులు (NPA)గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13 (2) క్రింద వారి చిరునామాలకు నోటీసులు పంపబడినవి కానీ అవి అందజేయబడకుండా తిరిగి వచ్చినవి మరియు అందువల్ల ఈ బహిరంగ ప్రకటన విధానం ద్వారా ఇందుమూలంగా తెలియజేయడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా	ఆస్తుల వివరాలు/ ఎన్‌ఫోర్స్ చేయదగిన సెక్యూర్డ్ ఆస్తుల చిరునామా	నోటీసు తేది	NPA తేది	బకాయి మొత్తం (నోటీసు తేది నాటికి)
1	అనూష కిరాణం అండ్ జనరల్ స్టోర్ / HCFJGT-SEC00001026584	జగిత్యాల టౌన్, కోరుట్ల టౌన్ మరియు మండలం వద్ద గల 655.37చ.అ.ల ఆర్.సి.సి. ప్లింత్ ఏరియా, 255.32 చదరపు గజాలు (లేదా) 213.47 చదరపు మీటర్ల విస్తీర్ణం, ఇం.నం. 4–1–659/2/1/2 గల స్థిరాస్తి యావత్తూ మరియు సరిహద్దులు: తూర్పు: 18 అడుగుల వెడల్పు గల రోడ్డు, పడమర: చింతకింది రాములు ఖాళీ స్థలం, ఉత్తరం: చిత్తరి సాయిలు ఇల్లు, దక్షిణం: అనీస్ ఫాతిమా ఇల్లు H.No. 4–1–659/2	23-06-2026	06/05/2024	Rs.17,41,907 (29/05/2026)
2	శ్రీ నవదుర్గా మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ / UG-NALMS0000014730	రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా నల్లగొండ పరిధిలో, నల్గొండ టౌన్, మున్సిపాలిటీ లోకల్ లిమిట్స్ పరిధిలో నల్గొండ టౌన్ మరియు జిల్లా, పెద్దబండ వద్ద గల 15 సం॥రాల వయస్సుగల భవనం, ఎసీసీ షీట్స్ రూఫ్‌తో 400.00 చ.అ.ల ప్లింత్ ఏరియా, ప్లాన్ ప్రకారం 154.00 చదరపు గజాలు = 128.75 చదరపు మీటర్ల విస్తీర్ణం కలిగిన మున్సిపల్ డోర్ నం. 8–3–9 కలిగిన ఇల్లు యావత్తూ మరియు సరిహద్దులు: ఉత్తరం: ఇతరుల ప్లాట్, దక్షిణం: 70'–0" వెడల్పు గల రోడు, తూర్పు: 12'–0" వెడల్పు గల రోడ్డు, పడమర: ఇతరుల ఇల్లు.	23-06-2026	01-09-2024	Rs.16,56,262 (29/05/2026)
3	వెంగమాంబ ఎలక్ట్రికల్స్ / UG-NALMS0000013856	నల్గొండ జిల్లా, కొండమల్లేపల్లి మండలం, చేన్గారం గ్రామం మరియు గ్రామపంచాయతీ వద్ద గల 173.33 చదరపు గజాలు (లేదా) 144.929 చదరపు మీటర్లకు సమానమైన విస్తీర్ణం, ప్లాట్‌నం. 78, JB హిల్స్ డెవలపర్స్ అభివృద్ధి చేసిన వెంచర్ సెక్టార్ ఎ, హైదరాబాద్ నుండి నాగార్జునసాగర్ PWDలో సర్వే నం. 166, 164 పార్ట్‌లో ఒక ఖాళీ ప్లాట్ యావత్తూ మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెంబర్ 77, దక్షిణం: ప్లాట్ నెంబర్ 79, తూర్పు: 40'–0" వెడల్పు గల అంతర్గత రోడ్డు , పడమర: ప్లాట్ నెంబర్లు (70, 71)	23-06-2026	01-06-2024	Rs.25,62,239 (29/05/2026)
4	కోటి డైయిరీ ఫామ్ / HCFWAR-SEC00001032291	వరంగల్ జిల్లా, నర్సంపేట మండలం, మహేశ్వరం గ్రామపంచాయతీ వద్ద గల 355.00 చదరపు గజాల విస్తీర్ణం, వార్డు నెంబర్ 3 లో ఇ.నం. 3–119 మరియు దాని విభజిత ఇ.నం 3–119/1 కలిగిన ఖాళీ స్థలంలో ఇల్లు మరియు సరిహద్దులు: తూర్పు: GP రోడ్డు, దక్షిణం: మాదిరెడ్డి సందీప్ తండ్రి: దివంగత రాజిరెడ్డి ఇల్లు, పడమర: సింగిరికొండ నారాయణ మరియు పోగుల శ్రీనివాస్ ఇల్లు, ఉత్తరం: ఎల్లబోయిన కుమారస్వామి ఇల్లు మరియు ఖాళీ స్థలం	23-06-2026	01-02-2024	Rs.17,90,621 (29/05/2026)
5	న్యూ అలంకార్ హెయిర్ డ్రెస్సెర్స్ / HCFNIZSEC00001009779	రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, మరియు రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ మరియు నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, నిజామాబాద్, నగరం, డ్రైవర్ కాలనీ వద్ద వార్డు నం. 10, బ్లాక్ నం. 10లో మున్సిపల్ నం. 10–10–1077/20/a కలిగిన ఖాళీ స్థలంలో ఆర్‌సిసి రూఫ్ ఇల్లు. మొత్తం విస్తీర్ణం 154.19 చ.గ.లు లేదా 128.91 చ.మీ.లు, ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా 360.75 చ.అ.లు మరియు సరిహద్దులు:ఉత్తరం: శ్రీమతి నీల. భర్త:సాయిలు ఇల్లు, దక్షిణం: 40'–0"వెడల్పు రోడ్డు, తూర్పు: అంకుష్ ఇల్లు మరియు శ్యామ్ ప్లాట్, పడమర: రాజ్యలక్ష్మి ప్లాట్.	23-06-2026	01-02-2023	Rs.12,09,354 (29/05/2026)
6	కుడోస్ లేడీస్ అండ్ కిడ్స్‌వేర్ / HCFKAR-SEC00001018118	221.7 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో 37.86 చ.గ.ల విస్తీర్ణపు భూమి, సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ మండలం, హుస్నాబాద్ గ్రామం మరియు మున్సిపాలిటీ వద్ద గల ఇ.నం. 7–72/2 కలిగిన భూమి మరియు భవనం యావత్తూ మరియు సరిహద్దులు: తూర్పు: అర్రం సారంగ రాజు ఇల్లు, పడమర: అర్రం సంజీవరాణి ఇల్లు, ఉత్తరం: 17 అడుగుల త్రోవ, దక్షిణం: కోయిలకారి యాదగిరి ఇల్లు	23-06-2026	01-08-2023	Rs.13,12,819 (29/05/2026)
7	హమీద్ కిరాణం అండ్ జనరల్ స్టోర్ / HCFKAR-SEC00001034196	రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా వేములవాడ, జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్ అధికార పరిధిలో జి.పి సంకేపల్లి పరిధిలో రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ అర్బన్ మండలం, సంకేపల్లి గ్రామం వద్ద గల దిగువ తెలిపిన సరిహద్దుల ప్రకారం 242 చ.గ.లు లేదా 203.28 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణం, సర్వే నం. 402/డి కలిగిన ఖాళీ స్థలం యావత్తూ. దీనితో స్క్వెన్ మ్యాప్ జతచేయబడినది. సరిహద్దులు: తూర్పు: 18 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: పోచంపల్లి మల్లయ్య ఖాళీ స్థలం, ఉత్తరం: శీలం శ్రీనివాస్ మరియు ఇతరుల ఖాళీ స్థలం, దక్షిణం: నాంపల్లి మహేందర్ (అమ్ముకందారుడు) ఖాళీ స్థలం	23-06-2026	01-02-2025	Rs.12,05,152 (29/05/2026)
8	వేణు మీట్స్ హోటల్ / UGN-KLMS0000039712	నాగర్‌కర్నూల్ జిల్లా, పిన్ కోడ్ నెంబర్: 509102, కొల్లాపూర్ టౌన్ మరియు మండలం, పరిదెల వద్ద గల 222 చ.గ.ల విస్తీర్ణం, ఇ.నం. 1–4–134 కలిగిన స్థిరాస్తి యావత్తూ మరియు సరిహద్దులు: ఉత్తరం: గొల్ల వెంకటస్వామి స్థలం, దక్షిణం: రోడ్డు, తూర్పు: మీ యొక్క మిగిలిన స్థలం, పడమర: మీ యొక్క మిగిలిన స్థలం.	23-06-2026	01-01-2025	Rs.23,54,086 (29/05/2026)
9	శ్రీ ఏజెన్సీస్ / UG-WARMS0000018203	సబ్‌రిజిస్ట్రార్ జనగామ, జిల్లా రిజిస్ట్రార్ వరంగల్ పరిధిలో జనగామ జిల్లా, జనగామ మండలం, జనగామ మున్సిపాలిటీ వార్డు –6, బ్లాక్ –2, రోడ్డు ఇనవార్డ్ నుండి PWD, జనగామ టౌన్‌లో హౌసింగ్ బోర్డు నుండి హైదరాబాద్ రోడ్డు వరకు మున్సిపల్ లిమిట్స్ మధ్య 100 చదరపు గజాలు (లేదా) 83.60 చదరపు మీటర్ల విస్తీర్ణం,ప్లాట్ నెంబర్: 14, సర్వే నెంబర్: 323 లోని సరిహద్దులు: ఉత్తరం: ఇతరుల ప్లాట్, దక్షిణం: 28 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెంబర్ 15, పడమర: ప్లాట్ నెంబర్ 13	23-06-2026	01-01-2025	Rs.12,51,043 (29/05/2026)
10	సునైన మిల్క్ అండ్ డెయిరీ ఫామ్ / HCFWAR-SEC00001019088	రిజిస్ట్రేషన్ జిల్లా ములుగు మరియు జాయిట్ సబ్ రిజిస్ట్రార్ ములుగు పరిధిలో మల్లంపల్లి గ్రామపంచాయతీ, ములుగు మండలం, ములుగు రెవెన్యూ, ములుగు రిజిస్ట్రార్ రెవెన్యూ మరియు రిజిస్ట్రార్ ములుగు, 179.11 చ.గ.ల ఖాళీ ప్లాట్ ప్లింత్ ఏరియా 179.11 చ.గ.లు లేదా 149.77 చ.అ.లతో ప్రస్తుతమున్న ఇ.నం.ం 1–62/188/1 మరియు సరిహద్దులు:ఉత్తరం: మారపల్లి లావణ్య ఇల్లు, దక్షిణం: చిల్లా కుమారస్వామి ఇల్లు, తూర్పు: దాసరి సమ్మయ్య ఇల్లు, పడమర: రోడ్డు	23-06-2026	01-02-2024	Rs.5,77,335 (29/05/2026)
11	లక్ష్మీ గణపతి ట్రేడర్స్ / HCFJGT-SEC00001036253	జగిత్యాల జిల్లా, జగిత్యాల టౌన్ మరియు మండలం వద్ద గల 70.37 చదరపు గజాలు (లేదా) 58.83 చదరపు మీటర్ల విస్తీర్ణం, సర్వే నెంబర్: 2005/AA గల స్థిరాస్తి యావత్తూ మరియు సరిహద్దులు: తూర్పు: ముద్దం చిన్న గంగారం ఖాళీ స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: 12 అడుగుల వెడల్పు గల రోడ్డు, దక్షిణం: జోల రాజేందర్ ఖాళీ స్థలం (ఇ.నం. 6–2–100 సమీపంలో)	23-06-2026	01-11-2024	Rs.7,17,559 (29/05/2026)
12	ANR చికెన్ సెంటర్ / UGN-KLMS0000058426	నాగర్‌కర్నూల్ జిల్లా మరియు టౌన్, పిన్ – 509209, నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో నాగర్‌కర్నూల్ టౌన్ మరియు జిల్లా, ఎండబెట్ల శివారు, సర్వే నెంబర్లు: 38/^A, 38/^C వద్ద గల 133.33 చదరపు గజాలు లేదా 121.3 చదరపు మీటర్ల విస్తీర్ణం కలిగిన ప్లాట్ నం. 149 యొక్క స్థిరాస్తి యావత్తూ మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెంబర్ 150, దక్షిణం: ప్లాట్ నెంబర్ 148, తూర్పు: ప్లాట్ నెంబర్ 136, పడమర: 20 అడుగుల రోడ్డు	23-06-2026	05-03-2025	Rs.15,45,401 (05/06/2026)
13	షాదాబ్ ఎలక్ట్రికల్స్ / UGJGTMS0000000658	సబ్‌రిజిస్ట్రార్ ఖానాపూర్ మరియు జిల్లా రిజిస్టార్ ఆదిలాబాద్, నిర్మల్ జిల్లా, ఖానాపూర్ మండలం, సాతన్‌పల్లి గ్రామపంచాయతీ మరియు గ్రామం వద్ద గల 1350.00 చ.గ.లు లేదా 150.00 చ.మీ.ల విస్తీర్ణం, సర్వే నెంబర్